పెండింగ్ పనులు పూర్తయితేనే బిల్లులు

- ప్రత్యేక జీవోను విడుదల చేసిన కేంద్రం
- ఫలించిన ఎంపీ కవిత ప్రయత్నం

కార్యదర్శి శైలేశ్‌కుమార్‌కు వినతిపత్రం అందిస్తున్న ఎంపీ కవిత (ఫైల్)

మహబూబాబాద్, ఫిబ్రవరి 29: జిల్లాలోని అన్ని గ్రామాల్లో పెండింగ్ పనులను పూర్తి చేస్తేనే అందుకు సంబంధించిన బిల్లులు మంజూరు చేసేలా కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక జీవోను గురువారం విడుదల చేసినట్లు ఎంపీ కవిత తెలిపారు. ఈ విషయంపై గతంలో మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో బీఆర్ఎస్ ఎంపీ, జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి శైలేశ్‌కుమార్‌కు వినతిపత్ర అందజేశారు. దీంతో ఎంపీ ప్రయత్నం ఫలించింది. ఈ మేరకు ప్రజాప్రతినిధులు, ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

తాగునీటికి ఇబ్బందులు రాకుండా చూడాలి

మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి

అధికారులతో సమీక్షిస్తున్న మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి

మహబూబాబాద్, ఫిబ్రవరి 29: వేసవిలో తాగునీటికి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా తగిన జాగ్రత్త చర్యలు చేపట్టాలని మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి మున్సిపల్ అధికారులను ఆదేశించారు. గురువారం కార్యాలయంలో తాగునీటి ఎద్దడిపై అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. తాగునీటి సరఫరాలో అవాంతరాలు ఉండొద్దని, ఇబ్బందులు ఏర్పడితే సహించేది లేదన్నారు. మున్సిపల్ కమిషనర్ నోముల రవీందర్‌యాదవ్, డీఈ ఉపేందర్, టీపీఎస్ ప్రవీణ్ పాల్గొన్నారు.

గూడూరు: ఉపాధ్యాయులతో విద్యార్థులు

విద్యార్థులు ఉన్నత పౌరులుగా ఎదగాలి

గూడూరు, ఫిబ్రవరి 29: విద్యార్థులు సమాజం గర్వించేలా ఉన్నత పౌరులుగా ఎదగాలని హెచ్ఎం చీర భిక్షపతి సూచించారు. గురువారం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో స్వయంపాలన దినోత్సవం నిర్వహించారు. హెచ్ఎం మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో ప్రాధాన్యతగలదని, నవసమాజాన్ని, దేశాన్ని నిర్మించేందుకు ఎంతో దోహదం చేస్తుందన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పాలన

విద్యార్థులతో ఉపాధ్యాయులు

దంతాలపల్లి, ఫిబ్రవరి 29: మండలంలోని ఆగపేట ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు స్వయంపాలన దినోత్సవం నిర్వహించుకున్నారు. ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలు బోధించారు. డీఈవోగా వంశీ, హెచ్ఎంగా మహేశ్, ఉపాధ్యాయులుగా వ్యవరించారు. హెచ్ఎం రవీందర్,రాజు, వెంకన్న, రఘు పాల్గొన్నారు.

కలుసుకున్న పూర్వ విద్యార్థులు

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

కేసముద్రం, ఫిబ్రవరి 29: మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో 1990-91 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు గురువారం రెడ్డి ఫంక్షన్ హాల్‌లో కలుసుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకొని ఆనందంగా గడిపారు. అపదలో ఉన్న స్నేహితులకు ఆర్థికంగా చేయూత అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాశికంటి శ్రీనివాస్, మారం సమ్మిరెడ్డి, గంట రామ్మోహన్‌రెడ్డి, నల్ల కిరణ్, జీ అశోక్‌రెడ్డి, ఆర్ శ్రీనివాస్, జీ ఏకాంతం, నవాజ్, ఎస్ శ్రీనివాస్ రెడ్డి, ఎం శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ శ్రీనివాస్, ఎస్ భాస్కర్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE

★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య, మౌంట్ ఒపేర, గ్రీన్ సిటీ, సుచిరిండియాలో ప్లాట్లు కొనబడును. నో Brokrs. 9553973999 / 6303049720.
NT-313892

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319447

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

అస్తిపన్ను బకాయిల వడ్డీపై 90శాతం రాయితీ

మున్సిపల్ కమిషనర్ శాంతికుమార్

తొర్రూరు, ఫిబ్రవరి 29: మున్సిపాలిటీ పరిధిలో అస్తి పన్ను బకాయిపై విధించే వడ్డీలో 90శాతం రాయితీని ప్రభుత్వం ప్రకటించిందని మున్సిపల్ కమిషనర్ పీ శాంతికుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. ఆస్తిపన్ను చెల్లింపునకు మరో నెల రోజుల గడువు ఉన్నందున ప్రజలకు వెసులుబాటు కల్పించేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి అస్తిపన్ను చెల్లించిన వారికి మాత్రమే ఈ వడ్డీ రాయితీ అమలవుతుందన్నారు. పాత బకాయిలపై కేవలం 10శాతం వడ్డీ ఒకేసారి చెల్లించేలా వన్ టైం స్కీం తీసుకువచ్చిందని, 2023 మార్చి నాటికి ఆస్తి పన్ను, వడ్డీ, జరిమానాలు చెల్లించిన వారికి కూడా ఈ పథకం వర్తిస్తుందని, వారు చెల్లించిన 90 శాతం వడ్డీ మొత్తాన్ని వచ్చే ఆర్థిక ఏడాదిలో రాయితీ కల్పించనున్నట్లు పేర్కొన్నారు.

అభివృద్ధికోసం రేపటి నుంచి పర్యటన

మహబూబాబాద్, ఫిబ్రవరి 29: తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల సహకార అభివృద్ధి జనరల్ మేనేజర్, ప్రత్యేక అధికారి బీ ఆనంద్‌కుమార్ మార్చి 2 నుంచి జిల్లాలో పర్యటించనున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి బీ బాలరాజు ఒక ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా ఆర్థిక ఉపాధి పథకం ద్వారా వ్యక్తిగత రుణాలు మంజూరైన యూనిట్లను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారన్నారు. కార్యాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించిన అనంతరం రికార్డులను నవీకరించి పరిశీలిస్తారని పేర్కొన్నారు.

పార్లమెంట్ ఎన్నికలకు సన్నద్ధం కావాలి

- పెండింగ్ కేసులను పరిష్కరించాలి
- ఎస్పీ సంగ్రామ్‌సింగ్‌జీ పాటిల్

అధికారులతో మాట్లాడుతున్న ఎస్పీ సంగ్రామ్‌సింగ్‌జీ పాటిల్

మహబూబాబాద్, ఫిబ్రవరి 29 : పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు పోలీసు అధికారులు పూర్తి స్థాయిలో సన్నద్ధం కావాలని ఎస్పీ సంగ్రామ్‌సింగ్‌జీ పాటిల్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని టౌన్ పోలీస్ స్టేషన్ కాన్ఫరెన్స్ హాల్‌లో పార్లమెంట్ ఎన్నికల బందోబస్తుపై అదనపు ఎస్పీ జోగుల చెన్నయ్య, ట్రైనీ ఐపీఎస్ అధికారి పాండరి చేతన్‌తో కలిసి నిర్వహించి సమీక్షా సమావేశంలో సలహాలు, సూచనలు చేశారు. స్టేట్ బార్డర్, జిల్లాల సరిహద్దుల వద్ద చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి నిత్యం పర్యవేక్షించాలన్నారు. నిత్యం పోలీసుల పహారా, తనిఖీలకు ప్రణాళిక రూపొందించాలన్నారు. ప్రతి పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌వో తమ సిబ్బందితో తనిఖీలు చేసి అక్రమ రవాణా, మత్తు పదార్థాల వ్యాపారాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చేయాలని, ముఖ్యంగా పోలీస్ స్టేషన్‌ల పరిధిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని నిఘాను పటిష్టం చేయాలని, విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న గ్రేవ్, నాన్‌గ్రేవ్ కేసులను త్వరగా పరిష్కరించాలన్నారు. మహబూబాబాద్, తొర్రూరు డీ ఎస్పీలు తిరుపతిరావు, సురేశ్, సీఐలు పెండ్యాల దేవేందర్, ఆయా పోలీస్ స్టేషన్‌ల సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికే పోరాటం

ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

పెద్దవంగర : మాట్లాడుతున్న ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

పెద్దవంగర, ఫిబ్రవరి 29: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు తప్పవని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయులతో ఎంఈవో రాములునాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ బడులను కాపాడుకునే బాధ్యత అందరిపై ఉందన్నారు. కేవీబీవీలతో పాటు అన్ని పాఠశాలల్లో కేర్ టేకర్‌లను నియమించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మురళీకృష్ణ, నోడల్ హెచ్ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయ సంఘ నాయకులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి

దంతాలపల్లి : రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్సీ నర్సిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధ్యాయ, ప్రభుత్వ ఉద్యోగుల సంఘాల నుంచి సమస్యలపై వినతిపత్రాలు స్వీకరించారు. ఎంపీడీవో విజయలక్ష్మి, ఎంఈవో రాము, ఎంపీవో అఫ్సర్‌పాషా, ఉపాధ్యాయులు న్నారు.

మెరుగైన విద్య ప్రభుత్వ బాధ్యత

తొర్రూరు: మెరుగైన విద్య ప్రభుత్వ బాధ్యత. ఆ బాధ్యతల నుంచి ప్రభుత్వాలు తప్పించుకోవాలని చూడడం దురదృష్టకరమని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఆయా పాఠశాలల ఉద్యోగులు, ఉపాధ్యాయులతో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, ఎంపీడీవో సిలార్ సాహెబ్, వైస్ ఎంపీపీ ఇట్టే శ్యాంసుందర్‌రెడ్డి, ఎంఈవో గుగులోత్ రాము, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఏ మురళీకృష్ణ, ఎంఎన్‌వో బుచ్చయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేశ్వరరెడ్డి, ఉపాధ్యాయులు, సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

నర్సింహులపేట : సమగ్రశిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని ఎమ్మెల్సీ నర్సిరెడ్డికి వినతిపత్రం అందించారు. గురువారం మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో 15 ఏళ్లుగా కాంట్రాక్ట్ పద్ధతిలో తక్కువ వేతనంతో పనిచేస్తున్న సమగ్రశిక్ష కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని కోరారు. అనంతరం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మండలంలో ఉండాల్సిన గురుకుల పాఠశాలలను మార్చాలని వినతిపత్రం అందించారు. సమగ్రశిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం వీరన్న, కేజీబీవీ ఎస్‌వో స్వప్న, రవి, ప్రవీ ణ్, శ్రీదేవి, సైదులు, శైలం, కాంట్రాక్ట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఇంటర్ సెకండియర్ పరీక్షలు షురూ..

4,466 మందికి 4,288 మంది విద్యార్థులు హాజరు

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 29: జిల్లాలో 19 పరీక్ష కేంద్రాల్లో గురువారం ఇంటర్ ద్వితీయ సంవత్సర వార్షిక పరీక్షలు ప్రారంభమయ్యాయి. జనరల్ విభాగంలో 3,337 మందికి 3,236 మంది, వొకేషనల్ విభాగంలో 1,129 మందికి 1052 మంది విద్యార్థులు హాజరవగా, 178 మంది గైర్హాజరైనట్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సత్యనారాయణ తెలిపారు. పలు పరీక్షా కేంద్రాలను ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు తనిఖీ చేశాయి. అన్ని సెంటర్ల వద్ద తాగునీరు, వైద్య సిబ్బందిని సంసిద్ధం చేసినట్లు పేర్కొన్నారు.

తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలి : ఎంపీపీ

మాట్లాడుతున్న ఎంపీపీ సుశీల

నర్సింహులపేట, ఫిబ్రవరి 29: వచ్చే మూడు నెలలు గ్రామాలు, తండాల్లో తాగునీటి ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ టేకుల సుశీలా యాదగిరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో అధికారుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రతి ఇంటికి తాగునీరు అందేలా పంచాయతీ కార్యదర్శులు, బావులు, బోర్లు వినియోగంలోకి తీసుకొచ్చేలా చర్యలు చేపట్టాలన్నారు. ఎంపీడీవో డీ శ్రీను, ఎంపీవో సోంలాల్, ఆర్‌డబ్ల్యూఎస్ వెంకటేశ్వర్‌రెడ్డి, పీఆర్ఏఈ సుగుణాకర్, మిషన్ భాగీరథ ఏఈ రాకేశ్, కార్యదర్శులు ఉన్నారు.

పూలే స్ఫూర్తితో విద్యాభివృద్ధికి పాటుపడాలి

మహబూబాబాద్ రూరల్ : కరపత్రాలను ఆవిష్కరిస్తున్న డీఈవో, టీపీటీఎఫ్ నాయకులు

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 29: దేశంలో బాలికల విద్యకు బాటలు వేసిన సావిత్రీబాయి పూలే స్ఫూర్తితో విద్యాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డీఈవో రామారావు అన్నారు. గురువారం టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో ఈ నెల 10న నిర్వహించనున్న సావిత్రీబాయి పూలే విగ్రహావిష్కరణ- మహిళా సదస్సు కరపత్రాలను కలెక్టరేట్‌లో ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. పూలే ఆశయ సాధనకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో కవిత, శ్రీశైలం, విష్ణువర్ధన్, శ్రీనివాస్, రమేశ్, ఉపేందర్, విద్యాసాగర్ పాల్గొన్నారు.

తొర్రూరులో..

తొర్రూరు: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం సావిత్రీబాయి పూలే విగ్రహావిష్కరణ, మహిళా సదస్సు కరపత్రాలను టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కవిత ఆవిష్కరించి మాట్లాడారు. మహిళా ఉపాధ్యాయులు, అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింత విష్ణువర్ధన్‌రెడ్డి, హెచ్ఎం జెల్ల లక్ష్మీనారాయణ, సంఘ రాష్ట్ర కౌన్సిలర్ పీ వినోద్‌రెడ్డి, తొర్రూరు మండల ప్రధాన కార్యదర్శి ఈ సైదులు, వెంకటేశ్వర్లు, సీహెచ్ స్వామి, జ్యోతి, షహనా బేగం, ప్రవీణ్‌కుమార్, సోమేశ్వర్ పాల్గొన్నారు.

పదకొండైనా పత్తాలేని అధికారులు

- పడిగాపులు కాస్తూ ఇబ్బందులు పడుతున్న ప్రజలు, ప్రజాప్రతినిధులు
- తగిన చర్యలు తీసుకోవాలని వేడుకోలు

ఎంపీడీవో కార్యాలయంలో ఖాళీగా ఉన్న అధికారుల కుర్చీలు

నర్సింహులపేట, ఫిబ్రవరి 29: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో అధికారులు సమయపాలన పాటించడం లేదని వైస్ ఎంపీపీ జాటోత్ దేవేందర్, ఎంపీటీసీలు పేర్కొన్నారు. గురువారం ఉదయం 10:30 గంటలకు రావాల్సిన అధికారులు 11 గంటలు దాటినా రాకపోవడంతో వివిధ పనుల కోసం కార్యాలయానికి వచ్చిన ప్రజలు వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. సూపరింటెండెంట్ ఉదయం 11:15గంటలకు రాగా, జూనియర్ అసిస్టెంట్ 11:45 గంటలకు వచ్చారని, రెండు నెలలుగా సూపరింటెండెంట్ ప్రజాప్రతినిధులకు రావాల్సిన నిధుల విషయంలో ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. ఉదయం 11 గంటల తర్వాత కార్యాలయానికి వచ్చి మధ్యాహ్నం 3 గంటలకే వెళ్లిపోతున్నారని వైస్ ఎంపీపీ దేవేందర్‌తోపాటు ఎంపీటీసీలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సమయపాలన పాటించని వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. కాగా, ఈ విషయంపై ఎంపీడీవో శ్రీనును వివరణ కోరగా.. అధికారులు సమయపాలన పాటించని విషయం తన దృష్టికి వచ్చిందని, వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

పట్టుదలతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలి

తొర్రూరు, ఫిబ్రవరి 29: పదో తరగతి విద్యార్థులు పట్టుదలతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు సేవా తరుణి అధ్యక్షురాలు వజినపల్లి శైలజ అన్నారు. గురువారం క్లబ్ ప్రధాన కార్యదర్శి తుమ్మూరు శ్రీదేవిరెడ్డి వెంకట్‌రెడ్డి దంపతుల ఆర్థిక సహకారంతో కంతాయపాలెం ప్రభుత్వ హైస్కూల్‌లో సుమారు 50 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, జామెట్రీ బాక్స్‌లను అందజేశారు. జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగడానికి పదో తరగతి తొలి మెట్టుగా ప్రతి ఒక్కరూ భావించాలన్నారు. అనంతరం వెలికట్ట గ్రామ యూత్ ప్రతినిధులకు క్రికెట్ కిట్లు అందజేశారు. పాఠశాల హెచ్ఎం తండా ప్రభాకర్, కొల్లూరి అశోక్, వజినపల్లి దీప, డొనిక రజని,పద్మావతి, ఉమ,విజయలక్ష్మి పాల్గొన్నారు.

విద్యతోనే బంగారు భవిష్యత్

ఇనుగుర్తి: మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలలో గురువారం వద్దిరాజు ట్రస్ట్ ఆధ్వర్యంలో విశ్రాంత తహసీల్దార్ ఒద్దిరాజు సుభాశ్చంద్ర విద్యార్థులకు ఉచితంగా హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేశారు. అనంతరం విద్యార్థులకు వాటర్‌బాటిల్స్ పంపిణీ చేశారు. పదో తరగతి విద్యార్థులకు మోటివేషన్ తరగతులు నిర్వహించి, చెడు వ్యాసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. హెచ్ఎం రూపారాణి, తెలుగు రచయిత రంగరాజు పద్మజ, ఒద్దిరాజు దిశ, సురేశ్, ఎంపీటీసీ రజితా శ్రీనివాస్, మాజీ సర్పంచ్ రామ్మూర్తి, మహేందర్‌రెడ్డి ఉన్నారు.

పట్టుదలతో చదివి.. 2 కొలువులు సాధించి..

హోటల్ నిర్వాహకురాలు జ్యోతికి ప్రభుత్వ ఉద్యోగాలు

హోటల్ నడిపిస్తున్న జ్యోతి

కేసముద్రం, ఫిబ్రవరి 29: మండల కేంద్రంలో టిఫిన్ సెంటర్ నిర్వహిస్తున్న ఓ మహిళ పట్టుదలతో చదివి 2 ప్రభుత్వ ఉద్యోగాలు సాధించింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి గ్రామానికి చెందిన జ్యోతి ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న సమయంలోనే 2003లో మండల కేంద్రానికి చెందిన చీకటి నవీన్‌తో వివాహం జరిగింది. జ్యోతి భర్త నవీన్, కుటుంబ సభ్యుల సహకారంతో ఆరేళ్ల తర్వాత 2009లో మళ్లీ చదువు ప్రారంభించింది. ఇంటర్మీడియట్, డిగ్రీ చదువుకుంటూనే కేసముద్రంలో జనరల్ స్టోర్‌ను నడిపించారు. స్టోర్‌లో లాభాలు రాపోవడంతో హోటల్ (టిఫిన్ సెంటర్) ఏర్పాటు చేశారు. హోటల్ నడపిస్తూ బీఈడీ, పీజీ పూర్తి చేసింది. గతేడాది బీఆర్ఎస్ ప్రభుత్వం గురుకులాల్లో ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇవ్వడంతో ఆగస్టులో నిర్వహించిన జేఎల్, పీజీటీ, టీజీటీ పోటీ పరీక్షలు రాసింది. ఇటీవల విడుదల చేసిన పీజీటీ, జేఎల్‌లో అత్యధిక మార్కులు సాధించి ఉద్యోగం పొందింది. టీజీటీలోనూ ఉద్యోగం వచ్చే అవకాశం ఉన్నదని జ్యోతి తెలిపారు. ఉద్యోగం రావడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు.

పాముకాటుతో ఒకరి మృతి

గూడూరు, ఫిబ్రవరి 29: పాము కాటుతో వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని గోవిందాపురంలో బుధవారం రాత్రి జరిగింది. ఎస్సై నగేశ్ కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన ఒర్సు వీరస్వామి (43) కరీంనగర్‌లో కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తున్నాడు. ఇటీవల గ్రామానికి వచ్చిన ఆయన బుధవారం రాత్రి మూత్ర విసర్జన కోసం ఇంటి బయటకు వెళ్లి వచ్చాడు. ఈ క్రమంలోనే ఏదో కుట్టినట్లు అనిపించిందని తల్లి వెంకటమ్మకు చెప్పి పడుకున్నాడు. అర్ధరాత్రి తల్లికి అనుమానం వచ్చి చూసి వెంటనే వీరస్వామి భార్య ఉపేంద్రమ్మకు తెలుపగా ఆమె పరిశీలించింది. వీరస్వామి నురుగులు కక్కి మృతిచెందాడు. ఉపేంద్ర ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

25 క్వింటాళ్ల నల్లబెల్లం పట్టివేత

నెల్లికుదురు, ఫిబ్రవరి 29: అక్రమంగా ఇంట్లో నిల్వ చేసిన 25 క్వింటాళ్ల నల్లబెల్లాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై కే క్రాంతికిరణ్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని రత్తిరాంతండాలో గురువారం సిబ్బందితో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న క్రమంలో అందిన సమాచారంతో ఆవులేగ తండాకు చెందిన గుగులోత్ నరేశ్ ఇంట్లో సోదాలు చేశారు. 50 బస్తాల్లో 25 క్వింటాళ్ల నల్లబెల్లం, 2 బస్తాల్లో క్వింటాళ్ల పటికను నిల్వ చేసినట్లు గుర్తించారు. వాటి విలువ రూ. 2.60 లక్షలు ఉంటుందని, వాటిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నల్లబెల్లం, పటికను నిబంధనలకు విరుద్ధంగా నిల్వ చేసినందుకు గుగులోత్ నరేశ్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

కొత్తగూడ, ఫిబ్రవరి 29: మండల కేంద్రంలోని మోడల్ క్రీడా బాలుర పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ఇన్‌చార్జి హెచ్ఎం దేవదాసు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 సంవత్సరానికి ఐదో తరగతిలో 40, ఆరో తరగతిలో ఒకటి, ఏడో తరగతిలో 4, 8వ తరగతిలో ఒకటి, 9వ తరగతిలో 4, పదో తరగతిలో 10 సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. మార్చి 4 నుంచి 6వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని,మరిన్ని వివరాలకు ఆశ్రమ ఉన్నత పాఠశాలలో సంప్రదించాలన్నారు.

సమ్మర్ యాక్షన్‌ప్లాన్ రూపొందించాలి : కలెక్టర్

మహబూబాబాద్, ఫిబ్రవరి 29: సమ్మర్‌లో తాగునీటి కొరత రాకుండా అధికారులు యాక్షన్ ప్లాన్ రూపొందించాలని కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ ఆదేశించారు. గురువారం ఐడీవోసీలోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా పంచాయతీ, మున్సిపల్, నీటిపారుదల శాఖ ఇంజినీరింగ్, మిషన్ భగీరథ అధికారులతో నిర్వహించిన సమీక్షలో సమ్మర్ యాక్షన్‌పై దిశా నిర్దేశం చేశారు. జిల్లాలోని బోర్ల పనితీరుపై నివేదికలు తయారు చేయాలని మరమ్మతులుంటే వెంటనే పునరుద్ధరించాలన్నారు. గ్రామాల్లో నీటి వనరులను పునరుద్ధరించి, తాగునీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని, ప్రైవేట్ బావులను గుర్తించి సంబంధిత వ్యక్తులతో మాట్లాడాలన్నారు. పైపులైన్లను పర్యవేక్షించాలని, లీకేజీలను గుర్తించి మరమ్మతులు చేయాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్, జడ్పీ సీఈవో రమాదేవి, సీపీవో సుబ్బారావు, ఇరిగేషన్ ఈఈ సమ్మిరెడ్డి, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

ధరణి దరఖాస్తులను పరిశీలించాలి

మహబూబాబాద్, ఫిబ్రవరి 29: ధరణి పెండింగ్ దరఖాస్తులను పరిశీలించాలని కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఐడీవోసీలోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిశీలన కార్యక్రమంపై అదనపు కలెక్టర్ డేవిడ్ ఆధ్వర్యంలో రెవెన్యూ సర్వే అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. క్షేత్రస్థాయిలో పర్యటించే బృందంలో తహసీల్దార్, సర్వేయర్, పంచాయతీ సెక్రటరీ, ఆర్ఐ ఉండాలన్నారు.

ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 29: ఎన్నికల సమయంలో ఓట్ల కోసం అమలు కాని అనేక హామీలను ప్రకటిస్తూ ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తున్నదని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యాప సీతయ్య అన్నారు. గురువారం పట్టణంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఇంత వరకు నిరుద్యోగులకు, మహిళకు తగిన న్యాయం చేయలేదన్నారు. మండలాల్లో విజయ సంకల్పయాత్ర, సభను విజయవంత